సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
గురువారం 28 నవంబర్ 2024 : పేజీలు 8

## వైభవంగా భూదేవి శ్రీదేవి సమేత

# చెన్నకేశవ స్వామి శివపార్వతుల కళ్యాణం



కమలాపురం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెద్ద చెప్పలి గ్రామంలో వెలసిన అతి పురాతనమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు బుధవారం వేద పండితులు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు కన్నుల పండుగగా స్వామి వాళ్ళ కల్యాణాన్ని నిర్వహించారు కళ్యాణ దాతలుగా ఆకుల నరేంద్ర, రెడ్డయ్య దంపతుల సహకారంతో నిర్వహించారు ఈ కళ్యాణం తిలకించేందుకు మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి పులకిందులయ్యారు ఈ ఆలయంలో శివనామస్మరణతో మారుమోగి పోయింది ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల నరేంద్ర ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు

### ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

పెద్ద చెప్పలి గ్రామంలో నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి శ్రీ శివపార్వతుల కళ్యాణానికి ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల నాగేంద్ర ఆహ్వానం 5లో



## కన్నుల పండుగగా

# అయ్యప్ప స్వామి 13వ లక్ష్యార్చన

యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: అయ్యప్ప మాలదారులచే అయ్యప్ప లక్ష్యార్చన పూజా కార్యక్రమం పట్టణ పరిధిలోని కడప రోడ్డు లో వెలిసిన అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప మాల దారులచే అయ్యప్పకు లక్షార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామికి విశేష పూజలు, అభిషేకాలు ,అర్చనలు నిర్వహించారు, అయ్యప్ప, వినాయక, కుమార స్వామి వారికి అత్యంత శోభాయమానంగా అలంకరించారు. గణపతి, అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా తయారు చేసి అంబులంపై ఆసీనులను చేశారు. అయ్యప్ప స్వామి మూలవిరాట్కు బస్మాభిషేకం, గందాభిషేకం, గోకు క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, నెయ్యాభిషేకములను గురుస్వాములు గుడిపాటి నరసింహులు, పెద్దిరెడ్డి, ఈశ్వరయ్యలు ఆధ్వర్యంలో అభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు నాగరాజు శర్మ, సోమశేఖర్ శర్మ దంపతులతో శ్రీ గణపతి హోమం, పూజా అష్టలక్ష్మి కళాశాల పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. 108 మంది అయ్యప్ప మాలదారులచే లక్ష్యార్చన పూజా కార్యక్రమం చేశారు. మహా మంగళహారతితో పూజ కార్యక్రమాన్ని ముగించారు. అయ్యప్ప మాలధారణ స్వాములు, గురుస్వాముల భక్తి పాటలతో ఆ ప్రాంతం పులకరించింది. అయ్యప్ప భక్తులు ఆలపించిన గీతాలతో మారుమోగింది. అనంతరం గురుస్వాములు మాట్లాడుతు అయ్యప్ప దీక్ష ఆరోగ్య రక్ష అని అన్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష



పరమార్థం అన్నారు. ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై సం పూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో కూడిన జీవన విధానం ధార్మిక భావాల ను అలవర్చుకోవాలని వారు అన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు నాగిరెడ్డి, మోహన్‌రెడ్డిలు అయ్యప్ప మాలదారులకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అన్ని వసతులను ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో మాలాధారణ వేసిన అయ్యప్ప స్వాములకు భక్తులకు వేలాది మంది గ్రామ ప్రజలకు భిక్ష (అన్నదానం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలాధారణ వేసిన అయ్యప్ప భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆటలు ఓటమిని, కష్టాన్ని భరించే శక్తిని ఇస్తాయి

## జిల్లా వార్షిక పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ పోటీలు-202 ప్రారంభంలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు







రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా వార్షిక పోలీస్ స్పోర్ట్స్ %డ% గేమ్స్ మీట్ పోటీలు-2024 ను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఫ్లాగ్ ను ఎగరవేశారు. స్టేట్ మీట్ లో డెకాత్ లెన్ 10 ఈవెంట్ల లో వరుసగా మూడు సంవత్సరాలు గోల్డ్ మెడల్ సాధించిన హెడ్ కానిస్టేబుల్ 672 చెన్నయ్య , రాష్ట్ర అథ్లెటిక్స్ లో నాలుగు గోల్డ్ మెడల్ సాధించిన ఉమెన్ పిసి 1836 పి. శశికళ ఎస్పీ క్రీడా జ్యోతిని అందించగా ఎస్పీ క్రీడాజ్యోతిని వెలిగించి పటాకులు, కలర్ బెలూన్ల మధ్య స్పోర్ట్స్ %డ% గేమ్స్ మీట్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ సిబ్బందిలో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి 'పోలీస్ స్పోర్ట్స్ మీట్' ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఆటలు ఓటమిని, కష్టాన్ని భరించే శక్తిని ఇస్తాయని. 24 గంటలు విధి నిర్వహణలో ఉండే పోలీస్ సిబ్బందికి ఈ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వారిలో ఉన్న క్రీడాప్రతిభకు గుర్తింపు వస్తుందన్నారు. జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర పోలీస్ మీట్‌కు పంపిస్తామన్నారు. పిల్లల్ని కూడా గేమ్స్ ఎక్కువగా ఆడించాలని దాని ద్వారా వారు మానసికంగా, శారీరకంగా దృఢంగా అవుతారని అన్నారు. జిల్లాల పునర్విభజన తర్వాత మొట్ట మొదటి సారిగా అన్నమయ్య జిల్లాలో పోలీసు స్పోర్ట్స్ మీట్ ప్రారంభించడం జరిగింది. 27,28,29 తేదీలలో వరుసగా మూడు రోజులు పాటు సాగే ఈ స్పోర్ట్స్ మీట్ లో 4 జోన్లకు సంబంధించిన 4 టీమ్ లు (రాయచోటి, మదనపల్లి, రాజంపేట,ఏఆర్ హెడ్ క్వార్టర్స్) కబడ్డీ, వాలీబాల్, పుట్ బాల్, అథ్లెటిక్, 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగుపందెం, హైజంప్, లాంగ్ జంప్, క్రికెట్, టెన్నీస్, షటిల్ మొదలగు క్రీడలలో పాల్గొంటారని అన్నారు. స్పోర్ట్స్ మరియూ గేమ్స్ జరుపుకోవడానికి అవకాశం కల్పించిన రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారకా తిరుమలరావు కి, కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ కి ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వెంకటాద్రి , రాయచోటి డిఎస్పీ కృష్ణమోహన్, మదనపల్లి డిఎస్పీ కొండయ్య నాయుడు, రాజంపేట డిఎస్పీ సుధాకర్, ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ, జిల్లాలోని సీఐలు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, మరియు ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది, పిఈటీ మాస్టర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోషక విలువలపై అవగాహన కార్యక్రమం




పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండల పరిధిలోని నలుపు రెడ్డిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సమగ్ర పోషకాలు విలువలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఇన్చార్జి హెచ్ఎం కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా పదవ తరగతి విద్యార్థులు ఎప్పటినుంచి కష్టపడి చదివితేనే 10 పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరన్నారు. అలాగే ఆరోగ్య సంరక్షణ కోసం మంచి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు అనంతరం మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ జయ ప్రదీప్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు మంచి మంచి పోషకాలు కలిగిన ఆరపదార్థాలు తీసుకుంటేనే ఆరోగ్యం బాగా ఉంటుంది అన్నారు. అనంతరం ఎరిస్ కంపెనీ ద్వారా రైతులకు నాణ్యమైన సూక్ష్మ పోషకాలు ఎరువులు అందించడం జరుగుతుందన్నారు అలాగే 150 మంది విద్యార్థులకు క్యారీ బ్యాగులను పంపిణీ చేశారుకార్యక్రమంలో సిఎండి రాహుల్. రైతులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ సొత్తు రికవరీ నిందితులు అరెస్ట్

### పులివెందుల అర్బన్ సీఐ జీవన్ గంగానాథ్ బాబు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల ప్రాంతంలో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తుల నుండి దొంగ సొత్తు రికవరీ చేసి నిందితులు అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరిచయం జరుగుతోందని పులివెందుల అర్బన్ సీఐ జీవన్ గంగానాద్ బాబు పేర్కొన్నారు. బుధవారం పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ జీవన గంగానాథ్ బాబు మాట్లాడుతూ తమకు వచ్చిన సమాచారం మేరకు పులివెందుల ముద్దనూరు రింగ్ రోడ్డు సమీపంలో పట్టుబడ్డ ముద్దాయిలు అయిన లింగు టేరి రాంబాబు నెల్లూరు, నడింపల్లి గోపి, కావలి, సోను కుమార్ రాయ్ బెంగుళూర్ అను ముగ్గురిని పులివెందుల బుధవారం 27వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దొంగ సొత్తును రికవరీ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరపరచడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వేణు, రమణ, శ్రీధర్ మల్లికార్జున, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## శివుడికి ప్రత్యేక పూజలు



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: కడప ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవిరెడ్డి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డితో కలిసి బుధవారం కడప నగరం మోచంపేట శివాలయంలో శివుడికి కార్తీక మాసం సందర్భంగా సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

# శిల్పారామంలో ఘనంగా కార్తీక వనభోజనాలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : కార్తీక మాసం సందర్భంగా శిల్పారామంలో శిల్పారామం సిబ్బంది మరియు ఉలిమెల్ల లేక్ సిబ్బంది కలిసి ఉసిరి చెట్లు క్రింద వనభోజనాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించడం జరిగిందని శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శిల్పారామం సిబ్బంది మ్యూజికల్ చైర్, స్పూన్ తో లెమన్, తాడు లాగుట పోటీలు నిర్వహించారు. ఆటల పోటీల్లో గెలిచిన విజేతలకు ఏఓ చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుధాకర్, ఏఈ వెంకట సుబ్బయ్య, ఫీల్డ్ సూపర్వైసర్లు ఇస్మాయిల్, సుబ్బారావు, వరప్రసాద్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు అన్నదానం



కడప ఎర్రముక్కపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక కొండూరు పిచ్చమ్మ వెంకట రాజు స్మారక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కడప నగరానికి చెందిన ప్రేమాలయంలో నిరాశ్రయులకు ఉదయం అల్పాహారం, రాత్రి భోజనం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి డా. వల్లూరు బ్రహ్మయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థ అధ్యక్షులు లయన్ కొండూరు జనార్ధన రాజు తన తల్లిదండ్రులు కొండూరు పిచ్చమ్మ వెంకటరాజుల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ అభాగ్యులను, అన్నార్తులను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బి. గోపి కృష్ణ, జనార్ధన రాజు సోదరి అచ్చమ్మ, కొండూరు చంద్రకళ కుటుంబ సభ్యులు శశాంక రాజు, ప్రియాంక, గొబ్బూరి కోటేశ్వరరావు, నిర్వాహకులు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ ఆధ్వర్యంలో శంఖవరం మరియు చింతలపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం గురించి అవగాహన మరియు వివిధ పంటలలో యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం నవరత్న, ఏపీ. సి.న్.ఫ్. సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్ :కడప నగరం హౌజింగ్ బోర్డు కాలనీలో గల రామాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో ప్రభుత్వం విప్,కడప శాసనసభ్యురాలు ఆర్ మాధవి గారు,పొలిట్ బ్యూరో సభ్యులు,కడప జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస రెడ్డిలు పాల్గొనడం జరిగింది.

## యర్రచందనం అటవీ ప్రాంతాన్ని సందర్శించిన స్క్వాడ్ డిఎఫ్ఓ రాజశేఖర్ బాబు



కలసపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా సరిహద్దుల లోని దివిటిమల్ల వాగు బేస్ క్యాంపు నందూ స్క్వాడ్ ప్రొద్దుటూరు డివిజనల్ ఫారెస్ట్ స్క్వాడ్ డిఎఫ్ఓ రాజశేఖర్ బాబు మరియు పోరుమామిళ్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథరెడ్డి లు గత రాత్రి బేస్ క్యాంప్‌లో బస చేశారు. ఈ సందర్భంగా స్క్వాడ్ డిఎఫ్ఓ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ రిజర్వు పారెస్టులో ఎర్రసంగణం ఉన్న ప్రదేశాలను తనిఖీ చేస్తూ ప్రస్తుతం టైగర్ క్యారిడార్ అయినందున పెద్ద బావి బీటు నుండి మల్లేపల్లి బీటువరకు మనం జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత మీపై ఉందని తెలిపారు ఎవరైనా అక్రమంగా రవాణా చేసిన అడవి ప్రాంతంలో అన్ని రకాల దందాలకు పాల్పడిన వారం దరిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. పోరుమామిళ్ళ ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథరెడ్డి డిపార్ట్ మెంట్,అధికారులు సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా స్క్వాడ్ డీఎఫ్ఓ గారికి, ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథరెడ్డి అటవీ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె సెక్షన్ అధికారి రమణయ్య డాగ్ స్క్వాడ్ హసన్ స్క్వాడ్ ఎఫ్ఎస్ఓ కాశిరెడ్డి తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాలబాలికల ఆరోగ్య సంరక్షణే కిశోరి వికాసం లక్ష్యం

### డాక్టర్ స్నేహ ప్రత్యూష



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్)లోని విద్యార్థిని విద్యార్థులకు నగరి గుట్ట, బాకారాపురం పట్టణ ప్రాథమిక వైద్యాశాల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంత కుమార్‌లు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఈ వయసులో బాల బాలికలలో వచ్చే మార్పులు, తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్యం పై దృష్టి సారించి జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ మానేసి, ఇంట్లో తయారు చేసే పౌష్టిక ఆహారం, ఆకుకూరలు, కూరగాయలు, సిరి ధాన్యాల లాంటి తీసుకోవలసిన ఆహారపు వివరాలు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ శ్రీధర్ చామకూరి



కెవిపల్లి మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా కేవి పల్లి మండలంలో బాల్య వివాహ్ ముక్త్ భారత్" దినోత్సవాన్ని పురస్కరించుకుని... బుధవారం ఉదయం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని... "బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్" కార్యక్రమాన్ని జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారు అన్నమయ్య కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం. బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం అభివృద్ధికి బాల్య వివాహాలు ఆటంకం కలిగిస్తాయి. వారి కలలను సాకారం చేసుకునే అవకా శాలను కూడా దూరం చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరి చేత "బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్" సాకారానికి కృషి చేస్తామని బాల్యవివాహాలకు వ్యతిరేకంగా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రాయ చోటి ఆర్డీవో శ్రీనివాస్, డ్వామా, హౌసింగ్, డిఆర్డిఏ పీడీలు వెంకటరత్నం, శివయ్య, సత్యనారాయణ, తాసిల్దారు, విఆర్ఓలు, ఎంపీడీవో, మండల స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజుకుంట, ఈడిగపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



చిట్వేలి మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంఈ రోజు అనగా బుధవారం మండల వ్యవసాయ అధికారి వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది వ్యవసాయ అధికారి సందీప్ మాట్లాడుతు ఇప్పుడు వ్యవసాయ శాఖలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు ట్రైకోడర్మా విరిడీ ఫాస్పరస్ సొల్యూబ్లిట్రక్జ్ బాక్టీరియా సబ్సిడీకి అందుబాటులో ఉందని తెలిపారు. ఉద్యాన అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు కూడా వ్యవసాయం సులువు పద్ధతులలో చేసి ఖర్చు తగ్గించుకునేలా చూడాలన్నారు. ఆయిల్ పామ్ పంట మామిడి పంటల గురించి క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, పంచాయతీ సెక్రటరీ రమణయ్య వ్యవసాయ సహాయకులు ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

## మాతమ్మ గుడికి రూ. 4 లక్షల విరాళం



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు మండలంలోని తాడివాండ్లపల్లి అరుంధతివాడకు రైల్వేకోడూరు మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి 4లక్షల చెక్కును ఎంపీపీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ రైల్వేకోడూరు మండలంలో ఇప్పటికే తనవంతు సహకారంగా పలు దేవాలయాలకు విరాళాలను అందజేసి నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా దైవ కార్యక్రమాలకు ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయడం మానవ ధర్మమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నూకా మహేశ్వర్ రెడ్డి, సర్పంచి బుడిగి శివయ్య, సర్పంచి రామకృష్ణారెడ్డి, గంగరాజు పాడు సర్పంచి కస్తూరి రామకృష్ణయ్య, వెంకట రెడ్డిపల్లె సర్పంచ్ హరి కృష్ణారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని సద్వినియోగం చేసుకోండి

### పీలేరు నియోజకవర్గ కార్య కర్తలకు ఎమ్మెల్యే నల్లారి పిలుపు



పీలేరు మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు టిడిపి సభ్యత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి టిడిపి శ్రేణులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు అభిమానులతో ఆయన సమావేశ మయ్యారు. 43సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా అతి తక్కువ సమయంలో 50 లక్షలకు పైగా సభ్యత్వాలు చేసుకోవడం, గతం కంటే భిన్నంగా ఈసారి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో టిడిపి మెంబర్‌షిప్ డ్రైవ్ కొనసాగు తుందని, మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో తెలుగుదేశంలో పార్టీలో సరికొత్త రిఫరల్ సిస్టంకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. గతంలో రెండు లక్షలు ఉన్న ప్రమాద బీమాను ఐదు లక్షలకు పెంచుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచిందని, 2024, 25 రెండేళ్లకు వంద రూపాయలు సభ్యత్వం చెల్లిస్తే భీమా వర్తిస్తుందని అర్హత ఉన్న వారందరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని, కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తారని ఆయన అన్నారు. పీలేరు నియోజకవర్గ పరిధిలో 70.000 తగ్గకుండా సభ్యత్వ నమోదు చేయాలని ప్రతి కార్యకర్త బూత్ లెవెల్‌లో లక్ష్యం మేరకు నమోదు చేయాలని సూచించారు. శాశ్వత సభ్యత్వ నమోదు లక్ష రూపాయలు చెల్లిస్తే వారికి ప్రమాద బీమాతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు తెలుగుదేశంపార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఐదునెలల్లో సాధించిన విజయాలు, పెన్షన్ల పెంపు, దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు పంపిణీ లాంటి చేపట్టిన సంక్షేమం, అర్హులకు అందించే మరిన్ని పథకాల గురించి, ఆయన కార్యకర్తలకు సూచించారు.

## సరైన ఎరువులు వాడితే అధిక దిగుబడి



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ సరైన ఎరువులు వాడితే పంటలలో అధిక దిగుబడి రాబట్టవచ్చని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలియజేశారు. బుధవారం రైల్వేకోడూరు మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా విపిఆర్ కండ్రిక గంగరాజుపాడులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ రైల్వేకోడూరులో భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రైతులు ఎరువులు వాడితే రైతులు అన్ని పంటలలో మంచి దిగుబడులు పొంద వచ్చునని తెలిపారు. ప్రస్తుతం వాతావరణం చీడ పీడాలకి అనుకూలంగా ఉన్నందున రైతులు ముందు జాగ్రతగా సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవా లని తెలి పారు. ప్రతి రైతు ఈపంట నమోదును తప్పనిసరిగా చేసుకొని, అన్ని పథకాలు లబ్ది పొందాలని కోరారు. ఉద్యాన శాఖాధికారి భాస్కర్ మాట్లాడుతూ రబీ నుండీ పంటల భీమాను రైతులు ప్రభుత్వం నిర్ణయించిన ప్రీమియం చెల్లించి పొందాలని కోరారు. అన్నమయ్య జిల్లాలో వరి, వేరుశనగ, టొమోటో, పంటలకి రబీ 2024-25 సీజన్లో భీమా వర్తిస్తుందని తెలియచేశారు. విహెచ్‌ఎ హరిత, మార్కెటింగ్ సిబ్బంది, ఏపీసీఎం ఎఫ్ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## హింసకు వ్యతిరేకంగా జెండర్ రిసోర్స్ సెంటర్

తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ తంబళ్లపల్లె మండలంలో జెండర్ ఆధారిత హింసపు వ్యతిరేకంగా జెండర్ రిసోర్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ విషయమై బుధవారం జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి ఎపిఎం గంగాధర్ నేతృత్వంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతి గురువారం ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జెండర్ ఆధారిత హింస సమస్యలపై సమీక్ష జరుగుతుందన్నారు. ర్యాలీలో ఈఓ ఆర్‌డి దిలీప్ కుమార్ నాయక్, ఏపీవో అంజనప్ప, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, టిడిపి మహిళా నేత సిద్ధమ్మ, మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సీసీలు, మండల సమాక్య సభ్యులు, ఐకెపి మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్యూర్ ఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ



రామాపురం మేజర్ న్యూస్ : మండలంలోని కుమ్మరపల్లి పంచాయతీ సురకవాండ్ల పల్లి ప్రాథమిక పాఠశాలకు గ్రీన్ కో సోలార్ క్లస్టర్ ఇంచార్జ సంపత్ కుమార్ ఇంచార్జ మహేశ్వర్ రెడ్డి. ఆధ్వర్యంలో ప్యూర్ ఫైడ్ మినరల్ వాటర్‌ను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోల్ రామ్మోహన్ రెడ్డికి బుధవారం అందజేశారు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డికి అందజేశారు. గ్రీన్‌కో సోలార్ సిబ్బందికి గ్రామ నాయకులు తాతిరెడ్డి ప్రదీప్ కుమార్ రెడ్డి. కోటిరెడ్డి కోటిరెడ్డి రామాంజులు రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్కూల్ కమిటీ చైర్మన్ స్రవంతి జీవన్ రెడ్డి. కృష్ణారెడ్డి రాంరెడ్డి. నాగభూష రెడ్డి. రామంజల్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతన హాస్పిటల్‌ను ప్రారంభించిన ముక్కా వరలక్ష్మి, ప్రభుత్వవిప్ అరవ శ్రీధర్



ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్ చిట్వేలు మండలం, తిమ్మయ్య గారి పల్లి పంచాయతీ, చిల్లావాండ్లపల్లి గొబ్బిళ్ళ చంగల్ రాయుడు డాక్టర్ పృధ్వి రాజ్ ఆహ్వానం మేరకు బుధవారం ఓబులవారి పల్లి మండలం చిన్నఓరంపాడు క్రాస్ నందు నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ముక్కా వరలక్ష్మి , ముక్కా సాయి వికాస్ రెడ్డి, ప్రభుత్వవిప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవశ్రీధర్ హాజరై ఆస్పత్రిని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయకులు పాల్కొన్నారు.

## విశ్రాంత గవర్నమెంట్ ఉద్యోగులకు భవనం కేటాయించండి



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ విశ్రాంత గవర్నమెంట్ ఉద్యోగులకు ఒక ప్రత్యేక భవనాన్ని ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నందు కేటాయించాలని విశ్రాంతి ఉద్యోగులు వినతి పత్రం అందించారు. రైల్వేకోడూరులో జరిగిన మండల్ మీటింగ్‌లో విశ్రాంత గవర్నమెంట్ ఉద్యోగులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వాజారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయ సముదాయం లో మాకు స్థలం కేటాయించి ఒక భవనం ఏర్పాటు చేయాలని కోరారు.

## అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీని కలిసిన మాధురి

సుండుపల్లె మండలంలోని మాధురి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వ్యవస్థాపకుడు డాక్టర్ రేపనసుధాకర్ అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పి వెంకటాద్రిని ఈరోజు అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలవతో సత్కరించి పూలబొకే అందజేశారు.



# డేటా విత్ ఎస్ క్యూఎల్ అంశంపై మిట్స్‌లో అతిథి ఉపన్యాసం



కురబలకోట, మేజర్‌న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు బుధవారం “డేటా విత్ ఎస్ క్యూఎల్” అనే అంశంపై అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థిని కే.పూజిత రెడ్డి,సాఫ్ట్వేర్ ఇంజనీర్,జేఎల్ఎల్ టెక్నాలజీస్,బెంగళూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ (ఎస్క్యూఎల్) అనేది ఒక ముఖ్యమైన డేటా సైన్స్ అనలిటిక్స్ అప్లికేషన్ లాంగ్వేజ్ అని,ఇది డేటాబేస్‌లతో ఇంటరాక్ట్ అవ్వడానికి,డేటాను త్వరగా క్యారీ చేయడానికి తిరిగి పొందడానికి ఉపయోగిస్తారని ఆయన అన్నారు. డేటాబేస్‌లలో ఉన్న డేటాను మార్పులు చేయడానికి, సులభంగా అర్థం చేసుకోగలిగే ఫార్మాట్‌లో డేటాను నిల్వ చేయడానికి ఉపయోగిస్తారన్నారు.పైథాన్, ఆర్ స్పార్క్ వంటి ఇతర డేటా సైన్స్ మరియు అనలిటిక్స్ సాధనాలు ఉన్నప్పటికీ, ఎస్క్యూఎల్ ఎస్క్యూఎల్ వాడుకలో సులభతరంగా చెప్పుకోవచ్చని ఆమె అన్నారు.టెక్నాలజీ ఇండస్ట్రీలో ఎటువైపు వెళ్లాలన్నా డేటాబేస్,(ఎస్క్యూఎల్) నైపుణ్యాలు చాలా అవసరం. ఐబీఎం, ఒరాకిల్, మైక్రోసాఫ్ట్ లాంటి పెద్ద కంపెనీలే కాకుండా పరిశ్రమలో ఆర్డీబీఎంఎస్ తో పనిచేసే ప్రతి కంపెనీ ఈ ఎస్.క్యూ.ఎల్ ని ఉపయోగిస్తారనన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ కె.దినేష్,కో–ఆర్డినేటర్ పి.ఫిరోజ్ ఖాన్,డి.సురేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గన్నె జన్మదినవేడుకలు




రాజంపేట, మేజర్‌న్యూస్ రాజంపేట రూరల్ టీడీపీ మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు పుట్టినరోజు సందర్భంగా అయన కార్యాలయంలో అయన అభిమానులు ఆయనశ్రేయోభిలాషులు జన్మదిన వేడుక కేక్‌కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి బాలింతలకు, గర్భిణీస్త్రీలకు పండ్లు, జ్యూస్ అందజేశారు. ఈ సందర్భంగా అయన అభిమానులు మాట్లాడుతూ ఆయనకు అష్ట ఐశ్వర్య ఆరోగ్యాలు ఆ దేవదేవుడు ప్రసాదించాలని నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అయన భవిషత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు చుండు సుధీర్, పార్లమెంట్ యూత్ ఉపాధ్యక్షుడు సింగన పరుశురాం, ఉప సర్పంచ్ కామినేని సతీష్ వరదయ్యగారిపల్లి ఎంపిటిసి నాగార్జున, సర్పంచ్ మహేష్, గ్రామకమిటీ అధ్యక్షుడు కొమ్మి సాంబశివయ్యనాయుడు, సీనియర్ టీడీపీ మలిశెట్టి సుబ్బరాయుడు, పసుపులేటి పెంచలయ్య, ఎన్టీఆర్ కేశవా, కేశినేని శ్రీనివాసులు, ఖలీల్, శంకర, సుబ్రహ్మణ్యం, మంచాల గంగాధర్, ఎంపిటిసి సురేష్, హరి, నాగినేని పవన్ కుమార్, నాగరాజు, వెంకట సుబ్బయ్య, వల్లి, నరేష్, మురళి, సుబ్రహ్మణ్యం, నరేష్, మస్తాన్, సుబ్బయ్య, హరి పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు సమాజానికి ప్రమాదకరం

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం బాల్యవివాహాలు ఎంత ప్రమాదకరమో తెలియజేస్తూ చిట్వేలి లో అవగాహన కల్పిస్తూ భారీ స్థాయిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయడంతో పాటు ర్యాలీని కూడా నిర్వహించడం జరిగింది ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ చిన్న వయసులో ఆడపిల్లలకు వివాహం చేయకూడదని కచ్చితంగా వివాహ వయసు 18 సంవత్సరాల తర్వాత మాత్రమే చేయాలని చిన్న వయసులో వివాహాలు జరగడం వలన వారి మీద కుటుంబ బరువులు పడడంతో పాటు ఆరోగ్యానికి కూడా ప్రమాదకరమని ఖచ్చితంగా అలా వివాహాలు జరిగితే తమ దృష్టికి వస్తే కేసులు నమోదు చేసేందుకు కూడా వెనకాడమని తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలని పిల్లలకు వివాహం చేయడం వలన జరిగే నష్టాలు ప్రమాదకర స్థాయిలో ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సురేఖ వాణి తో పాటు అంగన్వాడీ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

## చంద్రబాబుకు ముక్కా రూపానంద రెడ్డి వినతి



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ముక్కా రూపా నంద రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ నియోజక౯వర్గ అభివృద్ధి సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. సమస్యలన్నిటికీ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని పేర్కొన్నారు. రైల్వే కోడూరు ప్రజలు తమపై పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని తెలియజేశారు. ప్రతి గ్రామంలో ప్రతి వీధికి సిమెంటు రోడ్డు వేయించడం జరుగుతుందని విద్యుత్ త్రాగునీరు సమస్య లేకుండా చేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని ఆయన మీడియా వారికి తెలిపారు.

# ఉద్యోగ బకాయిలు వెంటనే చెల్లించాలి




రాయచోటి రూరల్ మేజర్ న్యూస్: ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన 11వ పిఆర్ సి, సరెండర్ లీవ్ బకాయిలు, పిఎఫ్, ఏపీ జిఎల్ఐ తుది చెల్లింపులు, రుణాల చెల్లింపులు వెంటనే చెల్లించాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివారెడ్డి, మధుసూదన ప్రభుత్వాన్ని కోరారు. నేడు స్థానిక ఎన్జీవో హెూం లో రీజినల్ కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగిన రాయచోటి రీజియన్ సమావేశానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే 30% మధ్యంతర భృతి ప్రకటిం చాలన్నారు. పిఆర్సి కమిటీనిఏర్పాటుచేయాలన్నారు. ఉపాధ్యాయులకు బోధ నేతర కార్యక్రమ భారం తగ్గించాలని, ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలని, సిపిఎస్ రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని ఈ రాష్ట్రంలో తీసుకురావాలని అన్నారు. డియసి నిర్వహించి ఉపాధ్యాయులకు పదోన్నతులను చేపట్టాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఆర్థిక బకాయిలపై ప్రభుత్వం స్పందించక పోతే ఎస్టియు ఆధ్వర్యంలో ఇతర సంఘాలను కలుపుకొని నిరసన కార్యక్రమాలు చేయబడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ మురళీకుమార్, జిల్లా మైనారిటీ కన్వీనర్ మున్వర్, ఎస్టియు నాయకులు నరసింహులు, సదా శివారెడ్డి, నాగరాజ, సుధాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, గోపికృష్ణ, శేఖర్ రెడ్డి, రామాంజులు, ప్రదీప్, మన్సూర్ పాల్గొన్నారు.

# బాల్యవివాహాల అనర్థాలపై అవగాహన

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన పెంచుకుని వాటిని అరికట్టాలని వన్ స్టాప్ సెంటర్ నిర్వాహకురాలు ప్రభావతి అన్నారు. బాల్ వివాహ ముక్త్ భారత్' ప్రచారాన్ని మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రి విజ్ఞాన్ భవన్‌లో వెబ్‌కాస్ట్ లింక్‌లో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం రాయచోటి ఆర్టీసీ బస్టాండ్ నందు అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతులకు 18 సంవత్సరాలు, యువకులకు 21 సంవత్సరాల వివాహ వయస్సు అని తెలిపారు. ఈ వయసు లోపు వివాహ చేస్తే దాన్ని బాల్య వివాహం కింద పరిగణించవచ్చన్నారు. ఇటువంటి వివాహాలు జరగడం ద్వారా ముఖ్యంగా ఆడపిల్లలు శారీరకంగానూ, మానసికంగానూ ఆర్థికంగానూ అనేక సమస్యలు ఎదుర్కొంటారని. బాల్య వివాహం వల్ల బాలికలు గర్భం దాల్చే సన్నద్ధత లేకపోవడంతో పుట్టబోయే బిడ్డకు తల్లికి ప్రాణహాని ఉందన్నారు. ప్రస్తుతానికి బాల్యవివాహాలు తగ్గినా, ఇంకా కొన్ని మారుమూల ప్రాంతాల్లో ఆడపిల్లల తల్లిదండ్రులు అవగాహన రాహిత్యంతో తమ పిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు జరిపించేందుకు ప్రయత్నిస్తున్నారని




తెలిపారు. ఇకపై అలాంటి ప్రయత్నాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త పడాలని కోరారు. మీ చుట్టూ బాల్యవివహాలు జరుగుతుంటే 1098 లేదా 100కి ఫోన్ చేయాలన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అనంతరం బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వన్‌స్టాప్ సెంటర్ సిబ్బంది షేక్ హసీనా, రెడ్డి ప్రసన్న, శ్రావణి, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రతిజ్ఞ

## విద్యార్థుల చేత ర్యాలీ మానవహారం




రామసముద్రం మేజర్ న్యూస్: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో బాల్య వివాహాల ముక్త్ భారత్ ప్రతిజ్ఞ రామసముద్రంలో నిర్వహించారు. ఎంపీడీవో భాను ప్రసాద్ ఎంఈఓ హేమలత, ఎస్సై వెంకట సుబ్బయ్య జూనియర్ కళాశాల నుండి ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కళాశాల విద్యార్థులతో లింగ ఆధారిత జాతీయ ప్రచారంపై ర్యాలీ మరియు ప్రతిజ్ఞ నిర్వహించారు. చెక్పోస్ట్ కూడాలలో విద్యార్థుల చేత మానవ హారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భానుప్రసాద్, ఎంఈఓ హేమలత, ఎస్ఐ వెంకటసుబ్బయ్య, ఏపీఎం, ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్ర కాంతమ్మ ఎస్‌హెచ్‌జి మహిళలు కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారుతున్న పూర్తికాని భవనం



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కార్యాలయాల సముదాయం మధ్య భాగాన మండల విద్యాశాఖ కార్యాలయం అనుబంధంగా ఉపాధ్యాయులకు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అక్కడ భవన నిర్మాణానికి అంకురార్పణ జరగడం శుభ పరిణామమే అయినప్పటికీ దాదాపు దశాబ్దం పూర్వం ఇక్కడ భవన నిర్మాణానికి పూనుకొని స్లాబ్ వరకు తీసుకురావడం సంతోషం అయినప్పటికీ ప్రస్తుతం ఆ భవనం పూర్తికాక అసంపూర్ణంగా ఉండడంతో ఉపాధ్యాయులకు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు అసౌకర్యంగా ఉందని వారు ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు తక్షణమే మండల ఉన్నతాధికారులు మండల అభి వృద్ధి కార్యాలయా నికి ఎదురుగా అలా దర్శనమిస్తూ అసంపూర్ణంగా ఉన్న ఆ భవనం పైన ఎవరు కూడా దృష్టి పెట్టకపోవడం బాధాకరం ప్రజల కోసం అహర్నిశల కష్టపడుతూ సేవా దృక్పథం కలిగిన మండల నాయకులే ప్రస్తుతం కొదవలేదు అలాగే అధికారంలోకి రాకమునుపే ప్రస్తుతం అధికార పార్టీకి ఇన్చార్జిగా ఉన్న వ్యక్తి ఎన్నో దానధర్మాలు సేవ చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నాడువచ్చిన తర్వాత కూడా చేస్తూ ఉన్నారు ఇప్పుడైనా ఉపాధ్యాయులకు అసౌకర్యంగా ఉన్న ఈ భవనం పైన వారు దృష్టి పెట్టి ఈ భవనానికి సరైన నిధులు కేటాయించే విధంగా ప్రయత్నం చేసి పూర్తిచేయాలని ఉపాధ్యాయులు కోరుచున్నారు.

# కాంగ్రెస్ తోనే దేశాభివృద్ధి సాధ్యం

### పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి

పులివెందుల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే భారతదేశ అభివృద్ధి సాధ్యం అవుతుందని, అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలో వైయస్ షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాష్ట్ర ప్రజలు స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు రానున్నాయని, విజయవాడలో వైయస్ షర్మిల నిర్వహించు సమావేశాలకు హాజరు కావడం జరుగుతుందని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం విజయవాడలో ఏపీసీసీ అద్యక్షురాలు షర్మిల రెడ్డి అద్వర్యంలో జరిగిన నియోజకవర్గ ఇంచార్జి ల,డీసీసీ,సీసీ,ల మీటింగ్ లో పాల్గొన్నా కడప డి సి సి అద్యక్షురాలు విజయ జ్యోతి , పులివెందులనియోజకవర్గ ఇంఛార్జి మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి ,జమ్మలమడుగు ఇంచార్జి శివమోహన్‌రెడ్డి ,కడప ఇంచార్జి జకరయ్య ,కడప నగర అధ్యక్షుడు అఫ్జలా?న్ ,ప్రొద్దుటూరు ఇంచార్జి ఇర్ఫాన్ ,కమలాపురం ఇంచార్జి అశోక్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అటల్ పెన్షన్ యోజన పథకంతో వృద్ధాప్యంలో భరోసా



కలసపాడు, మేజర్‌న్యూస్ : అటల్ పెన్షన్ యోజన పథకంతో వృద్ధాప్యంలో భరోసా ఇస్తుందని ఎగువ రామాపురం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ గీతిక తెలిపారు. ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటల్ పెన్షన్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన తదితర పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎగువ రామాపురం పంచాయితీలో ఏపీజీబీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# హనుమనగుత్తి గ్రామంలో పొలం పిలుస్తుంది

యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని హనుమన గుత్తి గ్రామం నందు బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు, కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకు ఏవీ నరసింహారెడ్డి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు గకంది మరియు శనగ పంటలను పరిశీలించి రైతులకు కంది శనగ పంటలలో ఆచరించవలసిన ఆధునిక పద్ధతుల గురించి తెలియజేయడం జరిగినది. ఈ రబీ సీజన్ నందు సాగు చేసిన పంటలకు రైతులు తప్పనిసరిగా పంట బీమా చేసుకోవాలని తెలిపారు. మీ రైతు సేవ కేంద్రాల పరిధిలో గ్రామ సహాయకులను కలిసి పంట ధ్రువీకరణ పత్రము తీసుకుని పట్టాదారు పాసుబుక్కు బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు మొబైల్ నెంబర్, మీ దగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్ కు వెళ్లి పంటలకు బీమా చేసుకోవాలని తెలిపారు. ఈ పంటలకు బీమా చేసుకొనుటకు డిసెంబర్ 15వ తేదీ చివరి తేదీ అని తెలిపారు. బ్యాంకు లోను తీసుకున్నవారు బ్యాంకు లోనే ఫీల్డ్ ఆఫీసర్‌ను సంప్రదించి పంటల బీమా అక్కడే చేసుకోవాలని తెలిపారు. ఒకచోట మాత్రమే రైతులు పంటల బీమా చేసుకోవాలి.కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి మాట్లాడుతూ శనగ పంటలో వేరుకుళ్ళు తెగుళ్ళు నివారణకు హేక్సకోనోజోలు 2 మీలి లీటర్ నీటికి, 19-19-19 ఎరువును ఐదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి



చేసుకోవాలని తెలిపారు శనగపచ్చ పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజియేట్ 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల విధానాల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఫ్యూచర్ జనర్యాలీ పంటల భీమా కంపెనీ జిల్లా మేనేజర్ దిలీప్ ఏ పంటలకు ఎంత ప్రీమియం చెల్లించాలని తెలియజేయడం జరిగినది ఆయా పంటలకు రైతులు ప్రీమియం చెల్లించాల్సిన వివరాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకుడు పవన్, గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

# అంతర విశ్వవిద్యాలయ పోటీలలో వైవియూకు కాంస్య పతకం




కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయానికి చెందిన రేఖా మోని అంతర విశ్వవిద్యాలయ పోటీలలో కాంస్య పతకం సాధించింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతున్న దక్షిణ, పశ్చిమ భారత అంతర విశ్వవిద్యాలయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో యోగివేమన విశ్వవిద్యాలయం కు చెందిన రేఖా మోని 45 కేజీల విభాగంలో కాంస్య పథకం సాధించింది. ఈమె సిఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎమ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బిఏ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఈ సందర్భంగా రేఖా మోని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య పి పద్మ, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథరెడ్డి, వ్యాయామ విద్య, క్రీడల శాఖ విభాగ రామసుబ్బారెడ్డి అభినందనలు తెలిపారు.

# పెద్ద రంగాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి

పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద రంగాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పులివెం దుల జి.నాగలక్ష్మి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులతో క్రాప్ ఇన్సూరెన్స్ కి సంబంధించిన వివరాలను తెలియపరచడం జరిగినది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రింద 8 రకాల పంటలకు మంజూరు చేయబడినదని ఈ పంటలకు సంబంధించిన ప్రీమియంను రైతులు సిఎస్సి లో లేదా సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ మరియు ప్యాక్స్ మరియు పోస్ట్ ఆఫీస్ ల ద్వారా వారి యొక్క ఆధార్ భూమి కవులు కార్డు పంటవేసిన ధ్రువపత్రాన్ని బ్యాంకు వివరాలకు సంబంధించిన పత్రాలను సమర్పించి ఆన్లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి తక్షణ రసీదు పొంద వచ్చు అని తెలిపారు. ప్రీమియం చెల్లించాల్సినటువంటి ఆఖరి తేదీ 15 డిసెంబర్ 2024 అని తెలిపారు. అలాగే కంది పంటను సందర్శించడం జరిగినది. కంది పంటలు రసం పీల్చే పురుగుల నివారణకు వేప నూనె రెండు



మిల్లీలీటరు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు లేదా అసలు ఫేట్ మందును పిచికారి చేసుకోమని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పులివెందుల, పెద్ద రంగాపురం రైతు సేవ కేంద్రం ఇన్చార్జి ఎం.హరిత, పెద్ద రంగాపురం రైతులు పాల్గొనడం జరిగినది.

# చెన్నకేశవ స్వామి శివపార్వతుల కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)

మేరకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహా రెడ్డి సతీమణి సరళమ్మ ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో బాణ సంచారం పేల్చుతూ స్వాగతం పలికారు అనంతరం కళ్యాణం లో పాల్గొని కళ్యాణి తిలకించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ శ్రీ భూదేవి శ్రీదేవి సమేత చెన్నకేశవ స్వామి శ్రీ శివపా ర్వతుల కళ్యాణంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు ఈ గ్రామంలో ఇద్దరు దేవతామూర్తులు ఒకే ఆలయంలో వెలిసి ఉండడం అను నిత్యం పూజ అందుకొనుటం మంచి శుభ పరిణామన్నారు ప్రజలు రైతులు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకుంటున్నామన్నారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రభాకర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి, సుధాకర్, రఫీ ,తోట వెంకటే శ్వర్లు శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ తోట రవీంద్ర, వెంకట సుబ్బారెడ్డి, దివాకర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి ,శీలం మల్లే శ్వరుడు, మహేశ్వర్ రెడ్డి, ఖాదర్ బాషా, జంపాల నరసింహారెడ్డి, రమేష్ సుబ్రహ్మణ్యం, మహేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉచితంగా 5 లక్షల రూపాయల హెల్త్ కార్డు



తొండూరు, మేజర్‌న్యూస్: ఈ స్కీమ్ లబ్దిదారులను సామాజిక, ఆర్థిక, కుల జనగణన సోషియో ఎకనామిక్ క్యాస్ట్ సెన్సెస్ ప్రాతిపదికగా తీసు కుంటారు. మండల పరిధిలోని ఇనగలూరు విలేజ్ క్లినిక్‌లో బుధవారం తొం డూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆరిపుల్లా కార్యక్రమం నిర్వహించార్ను ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎంజేఏవై పథకాన్ని కేంద్రం 2018 సెప్టెంబర్ 23న ప్రకటించింది. ఈ ఆరోగ్య బీమా పథకం దేశంలోని 50 కోట్ల మంది లబ్దిదారులను ఉద్దేశించి ప్రారంభించారు. పథకం కింద పది కోట్లకు పైగా ఈ–కార్డులు కూడా జారీ అయ్యాయి. జాతీయ ఆరోగ్య రక్షణ పథకంగా ఉన్న దీని పేరును ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజనగా మార్చారు. ఇప్పుడు 70 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఈ పథకంలో అర్హులని తెలిపార్ను ఆయా సచివాలయ పరిధిలోని విలేజ్ క్లినిక్ కి వెళ్లి 70 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నార్ను అర్హులైన లబ్దిదారులకు ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండా దీని కింద సెకండరీ,టెర్షియరీ ఆరోగ్య సదుపాయాలను అందజేస్తారు. ఈ పథకం ప్రకారం నిర్దేశిత జాబితాలోని ఆస్పత్రుల్లో పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను ప్రభుత్వం అందిస్తుంది. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నార్ను దేశంలోని ఏ ప్రభుత్వ,ప్రైవేటు ఆస్పత్రుల్లో అయినా లబ్దిదా రులు ఉచితంగా నాణ్యమైన ఆరోగ్యసేవలు పొందవచ్చు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య ఏఎన్ఎం గౌరీ ఆశ వర్కర్లు రమాదేవి వరలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

# నష్ట పోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

### గ్రామాలల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
### జడ్పిటిసి కోకటం వెంకట బయపు రెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ

వేముల, మేజర్‌న్యూస్: గత నెల కిందట అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన వేముల మండలంలోని ప్రతి ఒక్క రైతును గుర్తించి వారికి నష్ట పరిహారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఉల్లి,చామంతి,అరటి వంటి పంటలవల్ల తీవ్రంగా నష్ట పోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి జడ్పిటిసి కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ కోరారు. బుధవారం వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఉన్నటువంటి సభాభవనంలో ఎంపిడిఓ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనా రాయణ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా వేముల జడ్పిటిసి కోకటం వెంకట బయపు రెడ్డి, వేము ల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ వేముల మండ లంలోని అన్ని గ్రామాలల్లో పారిశుధ్యం పై అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సర్పంచ్‌లు ఎంపీటీసీలు అధికారులు చొరవ తీసుకుని గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు కల్పించాలని సూచిం చారు. గ్రామాలలో వీధిలైట్లు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. అనం తరం మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతు సోదరులు పంట నమోదు చేసుకున్న రైతులు ఇన్స్యూరెన్స్‌ను మీసేవ కేంద్రాల్లో చెల్లించా లన్నారు. ఇన్స్యూరెన్స్‌కి సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు, అంతేకాకుండా రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్పు స్పింక్లర్స్ అందిస్తున్నట్లు తెలిపారు. తహశీల్దార్ ఇందిరా రాణి మాట్లాడుతూ ఎక్కడ అయిన రెవెన్యూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తె వెంటనే పరిస్కరిస్తాము అని అన్నారు. ఆర్డబ్ల్యు ఏస్ ఏ.ఈ. రమేష్ రెడ్డి మాట్లాడుతూ తొందరలో ఇంటి ఇంటికి తాగునీరు ప్రాజెక్టు పూర్తి అవుతుందని, ఎక్కడ కూడా తాగునీరు సమ స్య లేదని వివరించారు. విద్యుత్ శాఖ పై పలు సమస్యలు రావడం తో వెం




టనే అధికారులు సమస్యలు పరిష్కరించాలని ఏ.ఈ శ్రీనివాసులుకి తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లా డుతూ రైతులకు సబ్సిడీ ద్వారా మిని ట్రాక్టర్లను అందిస్తున్నామని వాటిని ఉపయోగించుకోవాలనీ అన్నారు, అంతే కాకుండా చిని రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు తెలియజేశారు, ఏపీఎం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ డ్వాక్రా రుణాలను అందిస్తున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ ఏఈ అబ్దుల్లా మాట్లా డుతూ వేముల మండలంలో ఉపాధి నిధుల ద్వారా 65 లక్షల సిసిలు నిర్మిం చామని, జెడ్పిటిసి గ్రాంట్ ద్వారా 25 లక్షల పనులు జరుగుతున్నాయన్నారు. అంతే కుండా ప్రతి అధికారి తప్పకుండా సమయ పాలన పాటించాలని ఎవరైనా సమయ పాలన పాటించ కుండా విధులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్య లు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వేముల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్ర రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి చెన్నారెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహా రెడ్డి, నీలావతి,లక్ష్మీదేవి, కో ఆప్షన్ సభ్యులు మండి మాపీరా, సర్పంచ్‌లు చెన్నారెడ్డి, రంగనాథము, సాకే రమంజనమ్మ, అర్జున్, మణికంఠ,అధికారులు, పిఆర్ ఎ.ఈ అబ్దుల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ రెడ్డి, ఏపిఓ మధు, ఏపీఎం ఆంజనేయులు, డాక్టర్ శరణ్య, ఐసిడిసి అధికారులు హసీనా, పంచాయతీ సెక్రటరీలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో కిషోరి బాలికలకు విజ్ఞానం అందించాలి

### ఎంపీడీవో వెంకటరమణారెడ్డి



రాజుపాళెం,మేజర్ న్యూస్: అన్ని రంగాల్లో కిషోర్ బాలికలకు సరైన విజ్ఞానం అందించి వారి జీవితంలో అన్ని విధాల ఎదిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో వెంకటరమణ రెడ్డి కోరారు బుధవారం మండల కేంద్రమైన రాజుపాళెంజెడ్పి ఉన్నత పాఠశాలలో కిషోరి వికాసం గ్రామస్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బాలికలకు విద్య ఆరోగ్యం భద్రత ఆర్థిక స్వాలంబన మెరుగుపరచడంలో పూర్తి అవగాహన కల్పించేందుకు అన్ని శాఖల సిబ్బంది కృషి చేయాలన్నారు ప్రధానంగా బాల్య వివాహాలను అరికట్టి చట్టాలపై అవగా హన పెంపొందించాలన్నారు తాహశీల్దార్ వెంకటేశ్వర్లు ఎస్ఐ వెంకటరమణ ఐసిడిఎస్ సిడిపిఓ అరుణ కుమారి కిషోరి వికాసం పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలోఇఓ పి ఆర్ డి షాకీర్ అలీ ఖాన్ మండల వైద్యాధికారి నిఖిల వెలుగు ఏపీఓ సుజాత ఐసిడిఎస్ సూపర్వైజర్ లు విజయేశ్వరి లక్ష్మీదేవి అంగన్వాడీ టీచర్లు సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళ పోలీసులు ఏఎన్ ఎంలు పాల్గొన్నారు

## వేరు కుళ్ళు తెగులు ను నిర్లక్ష్యం చేయవద్దు

### వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి

ముద్దనూరు, మేజర్‌న్యూస్: ఎటువంటి పరిస్థితులలో రైతులు వేరుకుల్లు తెగులును నిర్లక్ష్యం చేయొద్దని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి రైతులకు సూచనలు ఇచ్చారు. ముద్దనూరు మండలం లోని కాండ్లో పల్లి గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనగ పంట లో వేరు కుళ్లు తెగులు సోకి మొక్కలు చనిపోతున్నాయని వీటి నివారణకు గాను హెక్సా కొనజోలు అనే మందును 2 యమ్.యల్. లేదా ప్రొపికొన జోలు అనే మందును 1 యమ్.యల్.లేదా సాఫ్ 2.5 గ్రాములు లేదా టేబుకొనజోలు 1 యమ్.యల్.ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయా లని తెలిపారు.అలాగే ఇక కంది పంట విషయానికొస్తే కంది పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు గాను తగు సస్యరక్షణ చర్యలు పాటిం చాలని కోరారు.వేప నూనె 5 యమ్.యల్, కొద్దిగా సర్ఫ్ పౌడర్ ను కలిపి పిచికారీ చేయాలని కోరారు.బత్తాయి లో అంతరపంటగా సాగు చేసిన శనగ పంట ను




పరిశీలించి ఆ రైతుకు తగు సలహాలు ఇచ్చినట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకుడు యన్.రామ సుంధర్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# రైతు భాగస్వామ్యంతో పంటల భీమా

### మండల వ్యవసాయ అధికారి సరస్వతి

కమలాపురం, మేజర్‌న్యూస్ : రైతుల భాగస్వామ్యంతోనే పంటల బీమా కార్యక్రమాన్ని నమోదు చేస్తారని సరస్వతి తెలిపారు బుధవారం మండల పరిధిలోని పెద్ద చెప్పలి మరియు దేవరాజు పల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబి 2024–25 నుంచి రైతులు అవసరమైన ప్రీమియం చెల్లించి స్వచ్ఛం దంగా పంట బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు. వాతావరణ పరిస్థితు లు, ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడల కారణంగా పంటకు దిగుబడి నష్టం జరి గినప్పుడు రైతును ఆర్థికంగా ఆదుకోవడానికి పంటల బీమా దోహద పడుతుందని ప్రతి రైతు పంట బీమా చేయించుకోవాలని తెలిపారు. మిను ము, వేరుశనగ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తగు సూచన లు సలహాలు ఇవ్వడం జరిగింది. వేరుశనగ పూత దశలో 200 కేజీలు జిప్సం ను ఒక ఎకరాకు వేయడం వలన అధిక దిగుబడిని సాధించవచ్చని తెలిపారు. జింకు మరియు ఇనుము దాతులోప నివారణకు, పైరు మీద లోప లక్షణాలు గుర్తించినప్పుడు 0.2% జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి. ఇనుము దాతులోపాన్ని అన్నభేది 5 గ్రాములు, 1 గ్రాము నిమ్మ ఉప్పు లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఆరోగ్యవంతమైన




పంటలను పండించడానికి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఎంతో దోహదపడ తాయని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రోజా,గంగావతి,సోనీ ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనజీవామృతం తయారీని రైతులకు డెమో ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మంజుల, శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి

కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్ :కడప నగరం హౌజింగ్ బోర్డు కాలనీలో గల రామాలయంలో నిన్న సాయంత్రం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో ప్రభుత్వం విప్, కడప శాసనసభ్యురాలు ఆర్ మాధవి గారు,పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస రెడ్డిలు పాల్గొనడం జరిగింది.

# కోఆర్డినేటర్‌ల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో గోశాల దేవి



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ విజయవాడ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో కోఆర్డినేటర్‌ల నియోజకవర్గలా విస్తృత స్థాయి మీటింగ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ.ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ అధ్యక్షులు ఉప్పుల రాజు. మాజీ. పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి. మరియు.సి డబ్ల్యూ సి ప్రత్యేక రఘువీరారెడ్డి కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజులభాస్కర, పిసిసి జనరల్ సెక్రెటరీ అల్లా బకాస్, కడప జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి, రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్.శాంతయ్య, రైల్వే కోడూరు అసెంబ్లీ కోఆర్డినేట్ గోసాలదేవి, పుంగనూరు అసెంబ్లీ కోఆర్డినేట్ మురళి, పీలేరు అసెంబ్లీ కోఆర్డినేట్ సోమ శేఖర్ రెడ్డి, రాజంపేట అసెంబ్లీ కోఆర్డినేట్ పూలభాస్కర్ హాజరైనారు.

# టీచింగ్ లర్నింగ్‌పై ఒకరోజు వర్క్‌షాప్




రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ న్నమాచార్య విశ్వవిద్యాలయం, రాజంపేట,లో "సక్సెస్‌ఫుల్ టీచింగ్-లెర్నింగ్ రీసెర్చ్ ప్రాక్టీసెస్" అనే అంశంపై ఒకరోజు వర్క్ షాప్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ చాన్సలర్ డా. సీ. గంగి రెడ్డి, ప్రో-చాన్సలర్ సీ. అభిషేక్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జునరావు, డీన్లు, అన్ని విభాగాధిపతులు (హెచ్వోడీస్), బోధనా సిబ్బంది అందరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, హైదరాబాదులోని విజ్ఞాన భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విబిఐటి) డైరెక్టర్, ప్రొఫెసర్ వై.వి.ఎస్. ఎస్.ఎస్.వి. ప్రసాదరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా "సక్సెస్‌ఫుల్ టీచింగ్-లెర్నింగ్" అనే అంశంపై వారు మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు రూపకర్తలు. వారిని కేవలం పాఠాలను బోధించేవారిగా కాకుండా, ప్రేరణ కలిగించే వ్యక్తులుగా మార్చుకోవాలి. డిజైన్ థింకింగ్, బ్లెండెడ్ లెర్నింగ్ వంటి ఆధునిక బోధన పద్ధతులు ఉపాధ్యాయుల సామర్థ్యాలను పెంచడానికి అవసరం. ఉపాధ్యాయులు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, విద్యార్థుల నైపుణ్యాలు ఆలోచనా ధోరణిని అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని వారు పేర్కొన్నారు. అనంతరం చాన్సలర్ డా. సీ. గంగిరెడ్డి మాట్లా డుతూ, ఇలాంటి కార్యక్రమాలు విశ్వవిద్యాలయానికి విద్యా ప్రమాణాలను పెంపొం దించడానికి సహకరిస్తాయన్నారు. ప్రో-చాన్సలర్ సీ. అభిషేక్ రెడ్డి టీచింగ్-లెర్నింగ్ ప్రాక్టీసెస్‌లో కొత్త పద్ధతులు ఆవిష్కరించడంలో ఉపాధ్యా యులు ముందుండాలని అభిప్రాయపడ్డారు. రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జున రావు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని చెప్పారు. డీన్లు, విభాగాధిపతులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# గుండ్లూరు గ్రామపంచాయతీలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ రాజంపేట మండలం గుండ్లూరు చొప్పవారి పల్లి, రామాపురం గ్రామాల్లో బుధవారం నాడు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆదేశాలమేరకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టిడిపి శ్రేణులు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించి సభ్యత్వాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భారతాల శ్రీధర్ బాబు యాదవ్, అసెంబ్లీ కోఆర్డినేటర్ మల్లెం నరేష్ రాయల్, సాయి, బత్యాల గారి పి.ఎ లక్ష్మిప్రసాద్, పార్లమెంట్ బీసీ సాధికార సమితి కార్యదర్శి బదనాపురి శివ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ ఫౌండేషనుచే వెలుగు సంస్థలో దుస్తుల పంపిణీ



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మదనపల్లె కళాశాల (ఎన్.ఎస్.ఎస్) విభాగం వారు, మిట్స్ ఫౌండేషన్ ఆద్వర్యంలో మదనపల్లి పట్టణం,అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థ నందు దుస్తుల పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. వెలుగు సంస్థలో చాలా మంది వృద్ధులు వికలాంగులు ఉన్నారని,వెలుగు ఆశ్రమంలో ఉన్న వారికి వివిధ రోజుల్లో అన్నదానం తదితర కార్యక్రమాలను కళాశాల విద్యార్థులు అధ్యాపకులు చేశారని,అదేవిధంగా ఈ రోజు విద్యార్థులతో కలిసి అధ్యాపకులు డాక్టర్ అరుల్ కుమార్,పూజారి రాజేష్ వెలుగు ఆశ్రమాన్ని సందర్శించి వెలుగు సంస్థ మేనేజ్మెంట్ ఉదయ్ మోహన్ రెడ్డికి వెలుగు ప్రిన్సిపాల్‌కి 281 జతల దుస్తులను అందజేశారని ఆయన అన్నారు. కళాశాలలోని విద్యార్థులు మరియు అధ్యాపకులు ఉమ్మడిగా ఈ దుస్తులను సేకరించి వెలుగు సంస్థ వారికి అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రెటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మీ వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# పసుపులేటి మోహన్ మృతి టిడిపికి తీరని లోటు

మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకులు కురువంక మాజీ సర్పంచ్ మోహన్ మంగళవారం అనారోగ్యంతో బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా బెంగళూరులోని ఆసుపత్రి వద్దకెళ్లి మోహన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రాత్రి 10 గంటల ప్రాంతంలో కురువంకలోని వారి నివాసం వద్ద మోహన మృతదేహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మోహన పాడెను మోసి తన అభిమానాన్ని చాటు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏళ్ల రాజకీయ జీవితంలో పార్టీలకతీతంగా తనతోపాటు పనిచేసిన మోహన మృతి తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని,వారు లేని లోటు పార్టీకి తీవ్రనష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేతోపాటు పసుపులేటి మోహన్ అంత్యక్రియల్లో నియోజకవర్గం టిడిపి పరిశీలకులు గాజుల శివరాం ప్రతాప్,టౌన్‌బ్యాంక్ చైర్మన్ విద్యాసాగర్,రామకృష్ణ ఆచారి,జెసిబి వేణు,కురవ సంఘం రాష్ట్ర నాయకులు బెల్లె రెడ్డి ప్రసాద్,జనసేన నాయకులు రామాంజనేయులు,కౌన్సిలర్



నాగార్జున బాబు,జేసీబి మధుసూదన్ రెడ్డి,బీదం గురునాథ్ యాదవ్,రైస్ మిల్ శశికుమార్,జీవి నాయుడు,మంజునాథ్ పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# హ్యాండ్ సంస్థ ద్వారా దుప్పట్లు పంపిణీ



రాజంపేట, మేజర్ న్యూస్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ ద్వారా 2011 నుండి ప్రతి సంవత్సరం నవంబర్‌లో చలికి వణుకుతున్న రాజంపేట రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, పాత బస్టాండ్ రోడ్ల ప్రక్కన నిద్రిస్తున్న వారికి దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా చలికి వణుకుతున్న రాజంపేట రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, పాత బస్టాండ్ రోడ్ల ప్రక్కన నిద్రిస్తున్న వారికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. కార్య క్రమములో హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్తాపకుడు వెంకటరమణ, చిన్నయ్య, మణి, వెంకటేశ్వర్లు, సుబ్బారావు,కట్టా కృష్ణయ్య, భాస్కర్, నరేంద్ర, చంద్ర,, రంగ లోకేష్ పాల్గొన్నారు.

# రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలి




పుల్లంపేట, మేజర్‌న్యూస్ పుల్లంపేట మండలం కొమ్మన వారి పల్లి రైతు సేవా కేంద్రం నందు కేతపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా పకృతి వ్యవసాయం చేయాలి రభి సీజన్లో పంటలు పెట్టుకోవడం మరియు ఈ పంట నమోదు రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా చేయించుకోవాలని వివరించడం జరిగింది. పకృతి వ్యవసాయ ఇంచార్జి పి. మస్తాన్ మాట్లాడుతూ ప్రతి రైతు ఎక్కువ మోతాదులో పురుగు మందులు పంట పొలాల్లో వాడడం వలన ఆరోగ్యపరంగా మరియు ఆహారం తినడం వలన చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి కనుక మీరందరూ పకృతి వ్యవసాయంలో పండించి కూరగాయలు, ఆకుకూరలు తినడం వలన ఆరోగ్యం గా ఉండడం జరుగుతుంది. ఘన జీవామృతం, ద్రవా జీవామృతం, నీమాస్త్రం పొలాల్లో వాడడం వలన అధిక దిగుబడి రావడం జరుగుతుంది. రైతు సేవ కేంద్రం సిబ్బంది దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఈ పంట నమోదు రబిలో చేయించుకోవాలని వివరించారు. వెటర్నరీ అసిస్టెంట్ సుజాత మాట్లాడుతూ మేకలు, గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. డ్రిప్పు గురించి శివారెడ్డి మాట్లాడుతూ కొత్తగా అప్లై చేసుకునేవారు సబ్సిడీ ద్వారా తీసుకుంటున్నారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఇంద్రజ, సునీత దేవి, వెటర్నరీ అసిస్టెంట్ తనూజ రైతులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



నందలూరు మేజర్‌న్యూస్: నందలూరు మండల కేంద్రంలోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం అన్నమయ్య జిల్లా విద్యాశ్ఖాధికారి (డీఈఓ.) కె. సుబ్రమణ్యం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన రిజిస్టర్లు , రికార్డులు పరిశీలించారు. తరగతి గదుల్లో జరుగుతున్న బోధన అభ్యసన ప్రక్రియలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, ఉపాధ్యాయులకు సంబంధించిన అకడమిక్ మానిటరింగ్ అంశాలను పరీక్షించారు. పనితీరు పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు. పలు సూచనలు సలహాలు యిచ్చారు. అనంతరం విద్యార్థులచే బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జీసీడీఓ. ఎస్.శశికళ, డీఈఓ కార్యాలయ క్యాంప్ క్లర్క్ ఎస్.హాబీబ్, పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ ఎస్. రౌఫ్ బాష.. పాఠశాల ఉపాధ్యాయులు.. నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు..

# చమర్తి ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్

రాజంపేట రూరల్, మేజర్ న్యూస్‌బీ రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో రాజంపేట పట్టణంలోని పలు వార్డుల నందు రాజంపేట మండల వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ మెంబర్షిప్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా కూచివారిపల్లె -1 ఎంపీటీసీ కేశవులు ఆధ్వర్యంలో గాంధీనగర్ నందు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది.అలాగే చమర్తి అను చరులు మండల వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం తీసు కోవడం వలన ఐదు లక్షల బీమాతో పాటు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, టిడిపి పార్టీకి ఎన్నో ఏళ్ల నుంచి పనిచేస్తున్న నాయకులు కార్యకర్తలు కూడా సభ్యులుగా కొనసాగుతున్నారని, ఈసారి పాత సభ్యులతో పాటు కొత్తగా సామాన్య ప్రజలను కూడా టిడిపిలో భాగస్వామ్యం చేసి వారికి



అనేక ఉపయోగాలను కలిగించాలని పార్లమెంట్ అధ్యక్షులు ఆదేశాల ప్రకారం సభ్యత్వ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ చేయబడుతున్నట్లు వారు తెలియజేశారు.

# వైద్యం వికటించి చికిత్స పొందుతున్న బాధితుని పరామర్శించిన ముస్లిం మత పెద్దలు



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేటలో ఆర్ఎంపి బెంగాలీ డాక్టర్ చికిత్స వికటించి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెనగలూరు చెందిన బాధితుడు ఇస్మాయిల్‌ను బుధవారం ముస్లిం మత పెద్దలు పరామర్శించారు. మొలల చికిత్స చేయించుకున్న ఇస్మాయిల్ అనారోగ్యం పాలయినట్టు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ పీ.వీ.ఎన్ రాజు గుర్తించి, చికిత్స అందించి తిరిగి శస్త్ర చికిత్స చేసేందుకు సన్నహాలు చేశారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఇస్మాయిల్ త్వరగా కోలుకోవాలని ముస్లిం మత పెద్దలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇస్మాయిల్‌ను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మీడియాతో మాట్లాడుతూ ఇస్మాయిల్ కు మొలల సమస్యకు వైద్యం సరైన శస్త్ర చికిత్స చేయ లేదని దాంతో ఆయన తీవ్ర అనారోగ్య సమస్య ఎదుర్కొన్నారని ఇలాంటి పరిస్థితి మరి ఎవరికి రాకుండా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్. అఖిల్ షేక్. షాహిద్ ఎస్ఎండి. యూసుఫ్, పఠాన్. కరిముల్లా షేక్ . సాదిక్ షేక్. మొహిద్దిన్ ముస్లిం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పంచమ వేదం... మహాభారతం



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ నాలుగు వేదాల తరువాత పంచమ వేదంగా భారతీయ ఇతిహాసమైన మహాభారతం ప్రసిద్ధి చెందిందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని ఊటుకూరు నడిమి వీధి రామాలయంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజైన బుధ వారం ఆయన మహాభారత విశిష్టత పైన ధార్మికోపన్యాసం చేశారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు పర్యవేక్షణలో జరుగుతున్న కార్యక్రమంలో గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ధర్మం ఎచ్చట ఉంటుందో అచ్చట శ్రీకృష్ణ పరమాత్ముడు ఉంటాడని, కృష్ణ పరమాత్ముడు ఎచ్చట ఉంటాడో అక్కడ విజయం ఉంటుందని అందుకే మహాభారతం జయ కావ్యంగా కూడా పేరొందని ఆయన వివరించారు. మహాభారతంలోని ప్రధాన కథ పాండవులు కౌరవులకు సంబంధించినదే అయినా ఇందులోని సంఘటనలు, పాత్రలు, ధర్మసూక్ష్మాలు, భారత కథను విశ్వవ్యాప్తం చేశాయని ఆయన చెప్పారు. అనంతరం యూపీ రాయుడు, తంబా సుబ్రహ్మణ్యం, వేల్పుల వెంకటసుబ్బయ్య తదితరుల భజన బృందం చేసిన భజనలు భక్తులను విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు అయ్యపు రాజు చంద్రశేఖర్, హరిరాజు, పెమ్మా సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్ధవటం రామ్మోహన్, తోటా కనకయ్య, పెమ్మా మధు, గాదెల శేఖర్, జయమ్మ, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రబీ ఈ పంట నమోదు ప్రారంభం

## సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : ర బి లో వేసిన పంటకు ఈ పంట నమోదు కార్యక్రమం ప్రారంభించామని ఏడిఏ నరసింహారెడ్డి తెలిపారు మండలంలోని టీ చదిపిరాళ్ల గ్రామం నందు బుధవారం సహాయ వ్యవసాయ సంచాలకు ఏవి నరసింహారెడ్డి పర్యటించి రభి ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని కమలాపురం, ఎర్రగుంట్ల,వల్లూరు,ఎర్రగుంట్ల మండలాల్లోని రైతు సోదరులకు తెలియజేయడమేమనగా బుధవారం నుంచి రబీ లో సాగు చేసిన పంటలకు ఈ పంట నమోదు చేసే ప్రక్రియ ప్రారంభమైనది రైతులందరూ తప్పనిసరిగా మీ పరిధిలోని రైతు సేవ కేంద్రం సంప్రదించి మీరు సాగు చేసినటువంటి పంటలను ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు అలాగే ఈ పంటతో పాటు ఈ కేవైసీ కూడా చేసుకుంటేనే ఈ పంట పూర్తవుతుందని తెలిపారు ఈ పంట నమోదు చేసుకోవడం వల్ల రైతులకు పంటల బీమా, పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ పంట రుణాలు, కనీస మద్దతులకు పంటలు అమ్ముకోవడం, అన్ని పథకాలు ఈ పంటకు అనుసంధానం చేయడం వలన రైతులందరూ తప్పనిసరిగా సాగుచేసిన పంటలను ఈ పంట నందు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. దస్తగిరి, గ్రామ సహాయకులు మమత, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థులు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు గండి గురుకుల కళాశాలలో జరిగిన జోనల్ లెవెల్ క్రీడా పోటీల్లో విజయకేతనం ఎగరవేసి నేటి నుండి ఏలూరు జిల్లాలో పెదవేగి గురుకుల పాఠశాలలో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ హరి ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాలకు చెందిన విద్యార్థులు హై జంప్ లో అజయ్ మొదటి స్థానం సాధించగా క్యారమ్స్ లో వెంకటసుబ్బయ్య, వెంకట చరణ్ మొదటి స్థానం,శివమణి ఖో ఖో లో ద్వితీయ స్థానంలో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందుకు వారికి పాఠశాల ఉపాధ్యాయుల బృందం తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని వారి విజయానికి కృషిచేసిన కళాశాల పిడి రాహుల్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్ ను అభినందిస్తున్నట్లు వారు తెలియజేశారు ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రాంగణంలో ఉపాధ్యాయ బృందం నడుమున సత్కరించి రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు

# సంతోష్ విజేతకు వైవీయూ డాక్టరేట్



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగివేమన విశ్వ విద్యాలయం పరిధిలోని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల భౌతికశాస్త్ర శాఖ పరిశోధకులు జిల్లెల్ల సంతోష్ విజేతకు వైవీయూ డాక్టరేట్ ప్రదానం చేసింది. కడప గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజి భౌతికశాస్త్ర శాఖ ఆచార్యులు డా. బుసిరెడ్డి. సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో " ఆప్టికల్ కారక్టరైజేషన్ ఆఫ్ రేర్ ఎర్త్ అయాన్స్ డోపేడ్ బోరో ఫాస్ఫో జింక్ టంగ్ స్టేట్ గ్లాస్సెస్" అనే అంశంపై సంతోష్ విజేత చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వైవీయూ పరీక్షల నిర్వహణాధికారి ఆచార్య కెఎస్వీ కృష్ణారావు తెలిపారు. సంతోష్ విజేత రాసిన పరిశోధన వ్యాసాలు పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఈమె హైదరాబాద్ నగరంలోని భోజ్ రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో భౌతికశాస్త్రం విభాగాధిపతిగా పనిసేయుచున్నారు. డాక్టరేట్ పొందిన సంతోష్ విజేతను వైవీయూ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య పి.పద్మ, విశ్వవిద్యా లయ ప్రధానా చార్యులు ఎస్.రఘునాథరెడ్డి, కడప ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ రవీంద్రనాథ్, పరిశోధకులు, అభినందించారు. ఈ సంధ ర్భంగా కళాశాల ప్రధానాచా ర్యులు డా. జి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ కళాశాల ఆవిర్భావం నుండి ఇప్పటివరకు మొదటి మూడు డాక్టరేట్లు ఆర్ట్స్ కళాశాల పరిశోధక విద్యార్థులకు రావడం, వీరు డా. బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో డాక్టరేట్ పొందడం కళాశాలకే గర్వకారణం అని అన్నారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే : మాధవి

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : నగరంలోని భారతి హాస్పిటల్ అధినేత ప్రముఖ కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ ఎన్ స్వరూప రాణి,డాక్టర్ ఆర్ జి వి రెడ్డి మండల పరిధిలోని మామిళ్ళ పల్లె పరిధిలో నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి కడప ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి పాల్గొన్నారు,ఎమ్మెల్యేను వేదపండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజే శారు,అంతకుముందు ఆర్‌జివి రెడ్డి దంపతులు ఎమ్మెల్యే మాధవరెడ్డికి ఘన స్వాగతం పలికారు.అనంతరం పలువురు డాక్టర్లు, నాయకులతో ఎమ్మెల్యే మాధవరెడ్డి ముచ్చటించారు.

# సమిష్టిగా పని చేద్దాం అభివృద్ధిని సాధిద్దాం



రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలో సమిష్టిగా పనిచేసే అభివృద్ధిని సాధిస్తామని రైల్వేకోడూరు ఉప మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా సర్వసభ్య సమావేశం ఉందని అందరికీ తెలియ పరిస్తే చాలా మంది అధికారులు నిర్లక్ష్యంతో గైరహాజరయ్యారని ఆయన తెలిపారు. రైల్వే కోడూరు మండల ప్రతి సమావేశానికి గైర హాజరు అవుతున్నారని పాల్గొన్న సభ్యులు భారీగా ఫిర్యాదు చేశారు. రైల్వే కోడూరు మండలంలో అభివృద్ధికి పీట వేస్తారని సమావేశాన్ని నిర్వహిస్తే ఇక్కడికి అధికారులు రాకపోతే సమావేశం ఎందుకని అందుకే గైరహారైన అధికారులకు నోటీసులు జారీ చేయమని ఎంపీ డీవో నాగార్జునను కోరారు. రైల్వేకోడూరు పట్టణంలో పారిశుద్ధ్యానికి పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని సభ దృష్టికి సభ్యులు తేవడంతో దీనిపై ప్రత్యేక శ్రద్ధ సంబంధిత ప్రజాప్రతినిధులు స్పందించి పని చేయాలని ఆయన కోరారు. మైసూర్‌వారి పల్లి సర్పంచ్ సంయుక్త సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాన రహదారికి ఎన్నో గుంతలు ఏర్పడ్డాయని నిత్యం ప్రమాదాలు జరిగి చాలా మంది చనిపోతున్నారని దీనిపై తప్పక సభ్యులందరూ దృష్టి సారించాలని అన్నారు. అందుకు వైఎస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి స్పందిస్తూ దీనికి సంబంధించిన అధికారులు తిరుపతిలోని కార్యాలయము నందు ఏకగ్రీవ తీర్మానాన్ని పంపించి వారు స్పందించకుంటే వారం రోజుల్లో నిరసనను అన్ని పార్టీలతో కలిసి రోడ్డుపైనే బయటాయింపు జరుపుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోటి రత్నమ్మ, కో ఆప్షన్ మెంబెర్ అన్వర్ భాష, సర్పంచులు బుడిగి శివయ్య, ఆనాల కవితా చెంగల్రెడ్డి, దొమ్మరాజు సుబ్రహ్మణ్యంరాజు, దార్లచంద్రశేఖర్, రామకృష్ణ, నాయని హరికృష్ణ రెడ్డి, సుబ్బయ్య, దొంతి రెడ్డి రాజారెడ్డి తో పాటు మండల స్థాయి అధికారులు తిప్పన బాల నరసింహులు, ఏపీవో ఉమామహేశ్వరరావు, ఏపీఎం వసుంధర దేవి, వైద్యులు నవీన్, ఆయేషా, విద్యుత్ అధికారులు మండల అధికారులు పాల్గొన్నారు.

### మాతమ్మ గుడికి నాలుగు లక్షల విరాళం

రైల్వే కోడూరు మండలంలోని బుడుగుంట పల్లి పంచాయతీ తాడివాడి పల్లి గ్రామానికి చెందిన మాతమ్మ దేవాలయానికి వైఎస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి 4 లక్షల రూపాయలు చెక్కును ఆయన గ్రామస్తులకు అందజేశారు. రైల్వే కోడూరు మండలంలో దేవాలయాలకు తన వంతు సహకారంతో నిర్మాణానికి సహకరిస్తున్నారని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని అన్నారు.

## అతిపెద్ద రాజ్యాంగం భారతదేశ గొప్పతనం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 26 నవంబర్ రాజ్యాంగ అవతరణ దినోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న భారత రాజ్యాంగం మొదటిసారిగా నవంబర్ 26,1949 రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ నిర్మాణసభ ఆమోదించడం జరిగిం దన్నారు. ఈ రాజ్యాంగాన్ని తయారు చేయడానికి సుమారు 2 సంవత్సరాల 11నెలల 18 రోజులు కాలం పట్టిందన్నారు. ఈ రాజ్యాం గాన్ని ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలను పరిశీలించి దానిలోని ముఖ్యమైన అంశాలను మాత్రం స్వీకరించి భారత రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల సీనియర్ అధ్యా పకరాలు శివ పార్వతి దేవి ప్రసంగిస్తూ రాజ్యాంగ నిర్మాణానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివని వ్యక్తపరిచారు. అనంతరం




ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్ప రెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచ రాజ్యాంగంలో అన్నింటికంటే భారత రాజ్యాంగం ఉత్తమమైందని 448 ఆర్టికల్స్ 12 షెడ్యూల్ 25 భాగాలు కలిగి ఉన్నాయి.ఇంత పెద్ద లిఖిత రాజ్యాంగం ప్రపంచంలో ఎక్కడా లేదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతోపాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు. చివరగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు వాలంటీర్ చేత రాజ్యాంగ నిర్మాణ దిన ప్రతిజ్ఞ చేయించారు.

## బాల్య వివాహాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం లో బాల్య వివాహాల నిషేధానికి పోలీసులు, అధికారులు, నాయకులు, ప్రజలు సమిష్టి కృషి చేయాలని ఏఎస్ఐ నజీర్ భాష పిలుపునిచ్చారు. బుధవారం బాల్య వివాహాల కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మహిళా నేత సిద్ధమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలు సాంఘిక దురాచారం అని మరియు వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం వారి భవిష్యత్తు కలలను దూరం చేస్తుందన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోలీసులు, అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి పోరాటం చేయాలన్నారు. అనంతరం వాళ్లే వివాహాలకు వ్యతిరేకంగా అధికారులు, నాయకులు, మహిళలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి,కానిస్టేబుల్ మణి నాయక్, ఐకెపి మహిళ సంఘాలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపిని తిరుగులేని శక్తిగా మార్చుదాం

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం లో తెలుగుదేశం పార్టీని తెలుగుదేశం కుటుంబ సభ్యుల ఐకమత్యంతో తిరుగులేని శక్తిగా మార్చుదామని మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం లో ప్రతి ఒక్కరు సహకరించాలని అదేవిధంగా ప్రతి గడపకు మన మంచి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. మనలో ఏ సమస్య వచ్చినా కుటుంబ సమస్యగా పరిష్కరించుకొని భవిష్యత్తులో టిడిపికి మండలం కంచుకోటగా తీర్చిదిద్దుదామని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నేత సిద్ధమ్మ, తులసీదర్ నాయుడు, రామచంద్ర, కొటాల శివకుమార్, సోమశేఖర్, పురుషోత్తం, కృష్ణమూర్తి నాయుడు, నరసింహులు, మదన మోహన్ రెడ్డి,నాగేంద్ర నాయుడు, వెంకటే రెడ్డి, రాధా శెట్టి, సుధాకర్, గురుమూర్తి, సామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదు

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధిలో చేపట్టిన సిమెంట్ రోడ్లు, గోకులాల నిర్మాణాలు, ఉపాధి హామీ పనులలో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని పాలిటి కంట్రోలర్ ఉమామహేశ్వర్ హెచ్చరించారు. బుధవారం ఆయన ఈసీ రామన్నతో కలిసి కుక్క రాజు పల్లి, రెడ్డి కోట, రేణిమకులపల్లి, తంబళ్లపల్లె పంచాయతీలలో చేపట్టిన సిమెంట్ రోడ్లు నిర్మాణాలు, నిర్మాణ దశలోని గోకులాల నిర్మాణాల నాణ్యత, పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని మంజూరైన సిసి రోడ్లు, గోకుల నిర్మాణాలు వేగవంతం చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ తనిఖీలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ అలేఖ్య, టెక్నికల్ అసిస్టెంట్లు శేఖరమ్మ, శంకర, వెంకట్రమణ ఫీల్డ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# వక్ఫ్ సవరణ బిల్లు వ్యతిరేక సభను జయప్రదం చేద్దాం

### - వైసిపి సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ పిలుపు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : వక్ఫ్ సవరణ బిల్లును తిరస్కరిస్తూ ముస్లిం మైనారిటీల మనోభావాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే దిశలో భాగంగా కడపలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రతి ముస్లిం తరలివచ్చి సంఘీభావం తెలియజేయాలని వైసిపి సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక నక్కలదిన్నె ఈద్గాలో ముస్లిం మతపెద్దలు,ఉలేమా,ముత్తవలి,రాయచోటి ముఫ్తీ మసూమ్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సంఘాలు,వివిధ పార్టీలు,ప్రజాస్వామిక సంస్థలు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో వక్ఫ్ సవరణ బిల్లు-2024ను వ్యతిరేకిస్తూ జమాతే-ఉలేమా-ఇ-హింద్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీల మనోభావాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళడానికి కడపలో డిసెంబర్ 15వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ప్రతి ముస్లిం సోదరులు తరలివచ్చి సంఘీభావం తెలియజేయాలన్నారు.ఈ సమావేశం విజయవంతమవడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని,అందుకు తగినట్లుగా ప్రణాళికలను రూపొందించాలన్నారు.ఈ సభలో రెండు లక్షల మందికిపైగా ముస్లిం మైనారిటీలు హాజరుకానున్నారని,సభలో పాల్గొనటానికి వచ్చిన ముస్లిం సోదరుల సౌకర్యాలు,తీసుకొనవలసిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

## విలువ ఆధారిత ఉత్పత్తులతో అధిక లాభాలు

### కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల

కలికిరి మేజర్ న్యూస్ : విలువ ఆధారిత ఉత్పత్తులతోనే మెరుగైన లాభాలు పొందవచ్చునని కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల మహిళా రైతులకు సూచించారు. బుధవారం కె.వి.కె కలికిరి వారి ఆధ్వర్యంలో విలువ ఆధారిత ఉత్పత్తులపై నైపుణ్య శిక్షణ కార్యక్రమం బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి నందు గ్రామీణ మహిళలకు ఐదు రోజులపాటు విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీ పై శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలు, పండ్లు, ఆకుకూరలు పాలతో విలువ ఆధారిత ఉత్పత్తులను మహిళలతో చేయిస్తామని డాక్టర్ కె.మంజుల తెలియజేశారు. గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి పొందుట కొరకు ఈ విలువ ఆధారిత ఉత్పత్తులతో వ్యాపారం చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చునని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో అధికంగా రైతులు పండించే పంటలు అయిన మామిడి, టమోట, వేరుశనగ, బొప్పాయి మరియు పాల ద్వారా వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయవచ్చునన్నారు. గ్రామీణ మహిళలు ఈ ఐదు రోజులు కె వి కె వద్దకు వచ్చి ఈ ఉత్పత్తుల తయారీని స్వయంగా నేర్చుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు, సిబ్బంది, 20 మంది గ్రామీణ మహిళలు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయండి




తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం లో అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయాలని హౌసింగ్ డిఇ వెంకటరెడ్డి లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన కొటాల, ఆర్ఎన్ తాండ లేఔట్లలో ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇండ్లు పూర్తి చేసుకోకపోతే నష్టపోతారని త్వరగా ఇండ్లు నిర్మించుకుంటే బిల్లులు వెంటనే చెల్లిస్తామని హితవు పలికారు. అసంపూర్తి ఇండ్ల లబ్ధిదారుల సమస్యల పై ఇంజనీరింగ్ అసిస్టెంట్లు దృష్టి సారించి వారికి సహకరించాలన్నారు. మండలంలో గతంలో ఇండ్లు మంజూరు కాని అర్హులైన లబ్ధిదారులు పక్కా గృహాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ సుజాత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శేషాద్రి, పక్కా ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దళితుల సమస్యలు పరిష్కరించడమే మా ధ్యేయం

### రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్




కడప సిటి, మేజర్‌న్యూస్: దళిత వర్గాల సమస్యలను పరిష్కరించడంలో నిరంతరం కృషి చేస్తూ దళిత హక్కుల సాధనకు కృషి చేయడం జరుగుతోందని రాష్ట్ర మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపాక వినోద్‌కుమార్ తెలిపారు. బుధవారం కడప నగరంలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాయలసీమ మహిళా అధ్యక్షురాలిగా బండి నీతును నియామించారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తొలి నుంచి దళితుల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మానుయేల్ గున్నం పార్టీ వెంకటరమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినయ్ సాగర్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఉల్లి కిరణ్, రాయలసీమ అధ్యక్షులు మేకల ఓబులేసు, రాయలసీమ సోషల్ మీడియా అధ్యక్షులు సీకే. కుమార్, రాష్ట్ర మాలమహానాడు రామాజీ ఇమ్మానియేల్ వర్గం నేతలు, దళిత నేతలు పాల్గొన్నారు

# సిపిఎం మహాసభలను జయప్రదం చేయండి

### మండల కార్యదర్శి భైరవ ప్రసాద్




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పోరుమామిళ్ళ మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు మాట్లాడుతూ రెండవ మహాసభలు మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ భవనం వరకు ర్యాలీగా ఉంటుంది అని అనంతరం జెండా ఆవిష్కరణ తర్వాత మహాసభలు ప్రారంభమవుతాయి అనీ భైరవ ప్రసాద్ తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ సభ్యులకు ప్రజలకి కార్మికులకు, వ్యవసాయ కూలీలు ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా డిసెంబర్ 14, 15 వా తేదీలలో కడప జిల్లా మహాసభలు జిల్లా 12వ మహాసభలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు ఆదరించాలని అలాగే ఆర్థికంగా విరాలాలు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా ఎల్లవేళలా సిపిఎం ప్రజలకు దగ్గరగా ఉంటుందని వారన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు గౌసియా బేగం వరలక్ష్మి చిన్నయ్య గురయ్య బీబీలు రవి మేరీ ఓబులమ్మ పాల్గొన్నారు.

# దైవ సేవకులతో క్రిస్మస్ ప్రసంగాలు



కడప కల్చరల్ మేజర్ న్యూస్: క్రిస్మస్ పండుగ ను పురస్కరించు కుని 100 మంది దైవ సేవకులతో వాక్య ప్రసంగాలు లైన్ షూటింగ్ చేస్తున్నట్లు రక్షణ మినిస్ట్రీస్ ఫౌండర్ బిషప్ ముడం.మణి తెలిపారు.బుధవారం నగరంలోని రక్షణ ప్రార్థన మందిరంలో ఆమె విలేకరులతో మాట్లాడారు.2024 క్రిస్మస్ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.ప్రభువైన అందరికీ యేసు క్రీస్తు వారి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని ఆకాంక్షిం చారు. రక్షణ ఫౌండేషన్ అండ్ రక్షణ మినిస్ట్రీస్ ద్వారా ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్ర మాలు చేస్తున్నట్టు చెప్పారు. అనాథలు, అభాగ్యులను ఆదుకుంటున్నామని తెలిపారు.సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు చెప్పారు.అయితే ఈ సంవత్సరమున అనేకమంది సువార్త వినులాగున వందమంది దైవ సేవకుల క్రిస్మస్ ప్రసంగాలు లైవ్ షూటింగ్ రక్షణ మినిస్ట్రీస్ లో లైవ్ షూటింగ్ చేస్తున్నామని తెలిపారు.ఆసక్తి కలిగినటువంటి దైవజనులు క్రిస్మస్ ప్రసంగాన్ని మా రక్షణ ఫౌండేషన్ నుండి రక్షణ మినిస్ట్రీస్ లో షూట్ చేయబడుతుందని వివరించారు.కనుక క్రిస్మస్ ప్రసంగం దైవ సేవకులు చెప్పినట్లయితే అది లైవ్ రికార్డింగ్ తో యూట్యూబ్ , ఫేస్బుక్ సోషల్ మీడియా అంతట సువార్త వెళ్లాలని ఆశిస్తున్నామన్నారు. దేవుని ప్రేరేపణతో ఈ సంవత్సరం మేము 100 మంది దైవ సేవకుల ప్రసంగాన్ని షూట్ చేయాలనుకున్నామన్నారు.ఇంకా 30 ప్రసంగాలకు మాత్రమే ఛాన్స్ ఉంది ఎందుకంటే 70 మంది లిస్ట్ ఆల్రెడీ వచ్చిందని చెప్పారు.కాబట్టి దైవజనులు ఎవరైనా ప్రేరేపించబడిన వారు సెల్ 9030707971కు ఫోన్ చేసి సంప్రదించాలని వారు కోరారు.

# జలజీవన్ మిషన్ అమలు రాష్ట్రానికి నిధులు

### జనసేన నేత డాక్టర్ దాసరి రవిశంకర్



కడప ఏడురోడ్లు, మేజర్ న్యూస్: ఏపి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారని పులివెందుల జనసేన పార్టీ సీనియ ర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు. పార్లమెంట్ భవనం లో,ప్రధానమంత్రి కార్యాలయంలో జరిగిన భేటీలో ప్రధానంగా జల జీవన్ మిషన్ అమలులో రాష్ట్రానికి రావాల్సిన నిధులు,ఆ పథకం కాల పరిమితిని పొడిగించిన అంశాలపై విజ్ఞప్తి చేశారని అన్నారు అంతకుముందు మంగళవారం పవన్ కళ్యాణ్ కేంద్ర వ్యవసాయ శాఖ మం త్రి శివరాజ్ సింగ్ చౌహన్,కేంద్ర పంచాయ తీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రం జన్ సింగ్, రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్,జల శక్తి మంత్రి సి ఆర్ పాటల్ ను మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్రానికి రావలసిన నిధులు అభివృద్ధిపై చర్చించారు. పవన్ కళ్యాణ్ ఢిల్లీలో ఇంత మంది కేంద్ర మంత్రులను, ప్రధానమంత్రిని, ఉపరాష్ట్రపతి జగదీష్ ధనకడ్‌ను కలవడం ఇవే ప్రథమమని డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు.

# సైబర్ బుల్లింగ్ పైన అవగాహన



పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ బులింగ్ మీద అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపాల్ డా. బి శ్రీనివా సులు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైబర్ బుల్లింగ్ గురించి అవగాహన పెంచడం వల్ల ప్రజలు తమను తాము రక్షించుకోవడం సాధ్యమవుతుంది అన్నారు . సమాజం లో జరేగే టువంటి సైబర్ నేరాలు ,సైబర్ బల్లింగ్, సోషల్ మీడియా పట్ల కంప్యూటర్ అధ్యాపకుడు కె.రామ గంగి రెడ్డి అవగాహన కల్పించాడు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్. సుధీర, పిఆర్ఓ డా. బాల నారాయణ, కంప్యూ టర్ అధ్యాపకులు మహేంద్ర రెడ్డి, గౌతమి, సుజన కుమారి పాల్గొన్నారు.

# వింత వ్యాధితో మేకల మృతి దిక్కు దోచని స్థితిలో పెంపకం దారులు

### మేకల పెంపకందారులు చౌక ధరలకె అమ్ముకుంటున్న వైనం



చిట్వేలి మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాజుగుంట పంచాయతీ అనుంపల్లి గ్రామంలో గత 15 రోజుల నుంచి మేకలు మృతి చెందుతూ ఉన్న అధికారులకు ఆ విషయం తెలియకపోవడం బాధాకరము ఆ గ్రామంలోని ఐదారు కుటుంబాలు మేకలు మేపుకొని జీవనోపాధి సాగిస్తూ ఉండేవారు వారికి అనుకోని విధంగా తమకు జీవనాధారమైన మేకలు మృతి చెందడం వారు తల్ల ఢిల్లీ పోతున్నారు ఆర్థికంగా చాలా నష్టపోవడం జరిగింది దాదాపు తమ గ్రామంలో 20 కి పైగా ఇప్పటికే మేకలు మృతి చెందాయని ఈ విషయాన్ని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చామని హాస్పిటల్ కి వెళ్ళిన సమయంలో అక్కడ తమకు మందులు అందుబాటులో లేవని తెలపడం జరుగుతుందని వారు వాపోయారు ఇంత జరుగుతున్నప్పటికీ గ్రామాలలో గోపాల మిత్రలు పనిచేస్తూ ఉన్నప్పటికీ వారికి మేకల పెంపకం దారులకు సరైన చికిత్స చేయకపోవడం వల్లే జరిగిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మేకల పెంపకం దారులు మాటలలో మేకలు ముందు రోజు మేత తినకుండా ఉండడం ఆ మరుసటి రోజున దగ్గు వస్తుందని తర్వాత నోటి నుండి లాలాజలం రావడం రెండు మూడు రోజులకే ఇలా మరణించడం జరిగిపోయింది అని తమని తీవ్రంగా కలిసి వేసిందని ప్రభుత్వం అనేక రకాలుగా రైతులను పాడి పశువుల పెంపకం దారులను ఆదుకోవాలని ప్రయత్నాలు చేస్తూ ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం ఏమో తెలియదు కానీ తమ పాలిట శాపంగా తయారైందని తమ మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉందా లేదా అని కూడా తమకు తెలియదని ప్రస్తుతం ఇన్సూరెన్స్ కలిగి ఉంటే తమకు ఎంతో ప్రయోజనకరంగా ఉండేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు చివరకు వారు చేసేది ఏమీ లేక ఆ గ్రామంలో దాదాపు 500 మేకలు ఉండేవి వాటన్నింటినీ కూడా రెండు మూడు రోజుల్లోనే ఇంకా ఎక్కువ స్థాయిలో నష్టం జరుగుతుందేమోనని భయభ్రాంతులకు లోనై చౌకగానే వ్యాపారస్తులకు వాటిని అమ్మి వేయడం జరుగుతుంది ఇప్పటికైనా పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులు స్పందించి అలా మేకలు మరణానికి గల కారణాలను కనుగొని తక్షణమే చర్యలకు ఉపక్రమిస్తారని ప్రజలు ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు సంబంధిత పశు వైద్య అధికారిని వివరణ అడగగా అక్కడ మేకలు మరణించిన సంగతి తమకు తెలియదని తమ దృష్టికి వచ్చిన వెంటనే వాటి కారణాలకు కనుగొని తీరుతామని వారితో మాట్లాడామని అప్పటికి ఆ మేకలను వారు అమ్ముకున్నారని ఇంకా మిగిలి ఉన్న మేకలకు ఖచ్చితంగా తమ గోపాల మిత్రులు ఆ గ్రామానికి వెళ్లి సరైన చికిత్స అందించడానికి ప్రయత్నిస్తామని తెలియజేయడం జరిగింది.

# సామూహిక రుద్ర పూజకు అందరూ ఆహ్వానితులే

### ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్ నారాయణరెడ్డి



కలసపాడు, మేజర్‌న్యూస్ : కడప జిల్లా కలసపాడు మండలము కలడపాడు లోని శ్రీ లక్ష్మి చిన్నకేశవ స్వామి ఆవరణము నందు మరియు తెల్లపాడు గ్రామాల్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో మహా పవిత్రమైన మాసం కార్తీక మాసం సందర్భంగా కలసపాడులో 28వ తేదీ బేస్థవారము ఉదయము 7,నుండి 8,30 గంటలవరకు తెల్లపాడు గ్రామములో రామాలయం నందు 28, రాత్రి 6,30 నుండి 8 గంటలవరకు ధర్మకార్యక్రమాల్లో భాగంగా అధ్యాత్మికంగా ఆపరమశివుడి ఆశీర్వాదం గ్రామాల్లో ప్రజలకు నిండుగా ఉండాలని సామూహిక రుద్ర పూజ శివపరమాత్మకు అభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మిక సద్గురువులు పరమ పూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ శిష్యులు స్వామీజీ, వేద పండితులచే సామూహిక రుద్ర పూజ నిర్వహిస్తారు. శాస్త్రబద్ధంగా నమకం చమకం వినసొంపుగా ఉచ్చరిస్తారు.సత్సంగం భజన ఉంటుంది అందరూ ఆహ్వానితులే పూజ అనంతరం పాల్గొనే భక్తులకు ఆశీర్వచనము తీర్థ ప్రసాదాలతో పాటు తెల్లపాడు గ్రామస్థులచే అల్పాహారం టిఫన్ ఏర్పాటు చేస్తున్నారు అయ్యప్ప స్వాములు అన్నిరకాల మాలవేశిన స్వాములు చుట్టు పక్కన దూలం వారిపల్లే, కొండపేట గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు